

2లో

## పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుందాం

సీపీ అంబర్ కిషోర్ ఝా


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 105 శుక్రవారం | 20 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


# వీడని టెన్షన్..



## విడుదలకాని బీజేపీ జాబితా

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు పేర్లే ప్రకటించిన కాంగ్రెస్

### ఆశావహులకు తప్పని ఎదురు చూపులు

### అయోమయంలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పలువురి పేర్లు

రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే గత కొంత కాలంగా పార్టీ శ్రేణులను, కార్యకర్తలను సన్నద్ధం చేశారు. అయితే ఎన్నికల షెడ్యూల్ విడుదలై పది రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు బీజేపీ తొలి జాబితానే ప్రకటించకపోగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయడంతో కార్యకర్తలో అయోమయం నెలకొంది. ఒక్కో నియోజకవర్గంలో ఒకే పార్టీకి చెందిన నలుగురైదుగురు బరిలో నిలిచేందుకు సిద్ధపడుతున్న తరుణంలో ఒకరితో తిరిగితే మరొకరి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్న భయంతో పలువురు కార్యకర్తలు మొఖం చాటేస్తున్నట్లు సమాచారం. అయితే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు వీరేనంటూ ఇటీవల రోజుకో కొత్తపేరు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆశావహుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే టికెట్ తమకే వస్తుందన్న ఆశతో ప్రచారాన్ని ప్రారంభించిన పలువురు టికెట్ వస్తుందా..? రాదా..? అన్న భయంతో కంటిమీద కునుకు లేని జీవితాలను గడుపుతున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



## సరస్వతీ మాతగా అమ్మవారు

వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరో రోజు భద్రకాళి అమ్మవారు శ్రీ సరస్వతీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గంధోత్సవం, సాయంత్రం సాలభంజికసేవతో అమ్మవారిని ఊరేగించారు. మూలా నక్షత్రం, శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సరస్వతి మాతగా దర్శనమీయడంతో పలువురు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఉదయం నుంచే క్యూలైన్లు అన్నీ భక్తులతో నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది.
- వరంగల్ వాయిస్, కల్చరల్

## ప్రతి యువకుడు కథానాయకుడు కావాలి



- అప్పుడే కేసీఆర్ కనపడకుండా పోతాడు
- కారు పంచార్ చేసి ఇంటికి పంపాలి
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా బీజేపీలో చేరికలు

8లో..

## ఎస్సార్ యూనివర్సిటీలో బైక్ రేస్

అదుపుతప్పి రెండు బైకులు ఢీ

ఇద్దరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



8లో..



# వీడని టెన్షన్..

**విడుదలకాని బీజేపీ జాబితా**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు పేర్లే ప్రకటించిన కాంగ్రెస్**

**ఆశావహులకు తప్పని ఎదురు చూపులు**

**అయోమయంలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పలువురి పేర్లు**




**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** గోల్కొండ కోటపై కాశాయం జెండా ఎగురవేస్తామని చెప్పిన భారతీయ జనతా పార్టీ, వచ్చేది మా ప్రభుత్వమే అంటూ ప్రకటించుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ప్రకటించడంలో వెనుకబడిపోయాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల షెడ్యూల్ విడుదకంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామంటూ గొప్పగా చెప్పుకున్న ఆయా పార్టీలు అభ్యర్థుల ఎంపికలోనే మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే ఆశావహులు ఢిల్లీలో మకాం వేసి తమ గాడ్ ఫాదర్ల చుట్టూ ప్రదక్షినలు చేస్తున్నారు. అయితే తమ అనుయాయులు, ఫాలోవర్స్ కు టికెట్ దక్కుతుందా..? లేదా..? అన్న చర్చ సాగుతోంది. ఈ మేరకు తమ నాయకులకు ఫోన్‌లు చేసి టికెట్ ఎంత వరకు వచ్చింది..? ఖాయమేనా...! మార్పులు చేర్పులు.. జరగబోతున్నాయా...? తదుపరి నిర్ణయం ఏమిటీ..? లాంటి ప్రశ్నలు సంధిస్తూ ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. అయితే టికెట్ ఖరారయ్యే వరకు అందరిలోనూ అదే ఉత్కంఠ కొనసాగుతోంది.

## అయోమయంలో కార్యకర్తలు..

అభ్యర్థులు పేర్లు ఖరారు కాకపోవడంతో కార్యకర్తల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ఖరారు కావడంతో వారు ఊరు, వాడల్లో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను విడుదల చేయకపోవడంపై పార్టీ శ్రేణులు అసహనానికి గురవుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అభ్యర్థుల ప్రకటణ ఆలస్యం అయితే ఆ ప్రభావం గెలుపోటములపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన నెలకొంది. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న కారు పార్టీ నేతలు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వివిధ రకాల ఆశలు చూపుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను బీఆర్ ఎస్ లో చేర్చుకుంటూ తమ దూకుడును ప్రదర్శిస్తున్నారు. అభ్యర్థుల ప్రకటన ఎంత ఆలస్యం అయితే ఆయా పార్టీలకు అంత డ్యామేజీ అయ్యే అవకాశం ఉంది. ఈ ఆలస్యం అధికార బీఆర్ ఎస్ పార్టీకి ప్లస్ గా మారనుంది.

## కమలంలో అయోమయం..

భారతీయ జనతా పార్టీలో అయోమయ పరిస్థితి నెలకొంది. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎవరికి టికెట్ లభిస్తుందన్న టెన్షన్ ఆ పార్టీ ఆశావహులను పట్టి పీడిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేస్తుకున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి దాదాపు టికెట్ ఖరారైనట్లు ప్రచారం సాగినా ఇటీవల ఆయన బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో నర్సంపేట అభ్యర్థి ఎవరన్న సస్పెన్స్ నెలకొంది. అదే విధంగా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పేరు ఖరారు అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గంట రవికుమార్, సిద్దం నరేష్, అల్లం నాగరాజు, డాక్టర్ వన్నాల వెంకటరమణ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రదీప్‌రావు, వెంకటరమణ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా వరంగల్ పశ్చిమ నుంచి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. భూపాలపల్లి నుంచి చందుపట్ల కీర్తి రెడ్డి, పరకాల నుంచి కాళి ప్రసాద్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీలోనూ..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలోనూ ఆలస్యం జరుగుతోంది. అయితే ఆ పార్టీ నిర్వహించిన బస్సుయాత్ర అనంతరమే జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలోనూ ఆశావహులు భారీ సంఖ్యలో టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో వర్ధన్నపేటకు అధిక సంఖ్యలో దరఖాస్తులు రాగా, ఎవరికి టికెట్ ఇవ్వాలో తేల్చలేక అధిష్టానం సందిగ్ధంలో పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు ఎస్టీ నియోజకవర్గంనుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, స్టేషన్ ఘన్ పూర్ ఎస్సీ నియోజకవర్గంనుంచి సింగపురం ఇందిర, నర్సంపేట నుంచి దొంతి మాధవ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గం నంచి గండ్ర సత్యనారాయణ రావు పేర్లను మాత్రమే ఖరారు చేశారు. ఇంకా ఎనిమిది నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఖరారుపై అందోళన నెలకొంది. అయితే వర్ధన్నపేట ఎస్సీ రిజర్వుడు స్థానం కావడంతో మాదిగలకే టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. అధికార బీఆర్ఎస్ పార్టీ, సిటింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను ఢీకొట్టాలంటే అన్ని విధాలుగా యోగ్యుడైన అభ్యర్థి కోసం చూస్తున్నారు. అయితే రిటైర్డు ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పేరును ఇప్పటికే స్టీరింగ్ కమిటీ ఖరారు చేసినట్టు ప్రచారం సాగుతోంది. నాగరాజు ఎస్సీ మాల సామాజిక వర్గం కావడంతో మాదిగల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండడంతో నమిండ్ల శ్రీనివాస్ పేరును కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ టికెట్ కోసం చాలా మంది పోటీ పడినప్పటికీ మాజీ మంత్రి కొండా సరేఖ పేరునే దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ టికెట్ ఆశించినప్పటికీ అధిష్టానం సురేఖ వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.



# పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుందాం

**సీపీ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ వాయిస్, క్రైం :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. రేపటి నుంచి అక్టోబర్ 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లుగా ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగా తొలి రోజు శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శ్రస్త్ పరేడ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమములో కమిషనరేట్ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరవుతారన్నారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కమిషరేట్ కార్యాలయము నుంచి అశోక్ జంక్షన్ వరకు పోలీస్ కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డేను సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరాలను హన్మకొండ, కాజీపేట డివిజన్ల పరిధిలో 21వతేదీన, వరంగల్, మామూనూర్ డివిజన్ల పరిధిలో 27వ తేదీన, పోలీస్ కమిషనరేట్ కార్యాలయము, జనగాం డివిజన్ పరిధిలో 28న, స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట డివిజన్ల పరిధిలో 29న, పర్కాల, నర్సంపేట డివిజన్ల పరిధిలో 30న రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ చదువు చున్న విద్యార్థులకు "సమర్థవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతికత-ఉపయోగం" డిగ్రీ ఆపై విద్యార్థులకు "సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఆరికట్టడంలో పోలీసుల పాత్ర" అనే అంశంపై https://forus.gle/b7bejvalokj29Vuz6 ఆన్లైన్ లింక్ ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవలతో పాటు ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి ఫోటో గ్రఫీ పోటీలను నిర్వహింబచడుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గోనదలచిన ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు గత సంవత్సరం అనగా 2022 అక్టోబర్ నుంచి ప్రస్తుత సంవత్సరం 2023, అక్టోబర్ 24వ తేదీ మధ్యకాలంతో తీసిన మూడు ఫోటోలను https://forms.gle/ FkhB8qy9 wypwPVPC8 లింక్ లో అప్ లోడ్ చేయాలన్నారు.

## క్రొవ్వొత్తుల ర్యాలీ..

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు అశోక జంక్షన్ నుంచి కమిషనరేట్ కార్యాలయము వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు.



# నన్నపునేనికి మద్దతుగా ఆర్ఎంపీల తీర్మానం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు బీఆర్ ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మాణించింది. శివనగర్ స్టేషన్ రోడ్ లోని సాయి కన్వెన్షన్ హాల్ శుక్రవారం అసోసియేషన్ వరంగల్ తూర్పు నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్స్ అందరూ తన కుటుంబ సభ్యులని వారందరినీ కాపాడుకునే జిమ్మేదారి తనదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. వారికి ఏ ఆపద వచ్చినా ముందున్నానని ప్రకటించారు. ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల సమస్యలపై తాను అసెంబ్లీలో సైతం మాట్లాడి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపానన్నారు. నియోజకవర్గంలోని ఆర్ఎంపీ, పీఎంపీలకు 300గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. డాక్టర్ల ఆర్థిక పురోగతి, అభివృద్ధి, వ్యక్తిగత పనిలో వారికి అందుబాటులో ఉంటానన్నారు. ఐదు ఏండ్లకు ఒకసారి వచ్చే ఓటు మాత్రమే మిమ్మల్ని అభ్యర్థించి ఐదు ఏండ్లు నిరంతరంగా మీకు సేవ చేస్తూనే ఉంటానన్నారు. తన గెలుపుకోసం వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే తప్పదని అది అందరికీ తెలుసన్నారు. తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగర వేయడం ఖాయమన్నారు. ప్రజలందరు ఇప్పటికే ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గం, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, ఎలక్షన్స్ సంబంధిత అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023కు సంబంధించి ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించి ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ లకు మాస్టర్ ట్రేనర్స్ తో శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేటాయించే సిబ్బంది వివరాలు నమోదు చేసి ఆర్డర్స్ జారీ చేసి, శిక్షణ నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి సుబ్బారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఈడీఎం ప్రశాంత్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, డీటీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ములకనూరు గ్రామంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆడపడుచులు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమం దాదాపు గంటకు పైగా సమయం తీసుకున్న అందరూ ఉపవాస దీక్షతో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చిన వారు పంతులు చెప్పిన విధంగా మంత్రాల ఉచ్చరణతో భక్తిపార్వశంతో మునిగిపోయారు. ప్రతి ఏటా నిర్వహించే కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొనడం, వివేకానంద యూత్ నిర్వాహకులు కూడా ఏర్పాట్లు చేసి కుంకుమ పూజను నిర్వహించేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అర్చన పూజలో కూర్చున్న ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేశారు. కుంకుమార్చన కార్యక్రమాన్ని వివేకానంద యూత్ సభ్యులు దగ్గరుండి విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్



**వరంగల్ వాయిస్, కాటారం :** భారత రాష్ట్ర సమితి యూత్ కాటారం మండల ప్రధాన కార్యదర్శిగా గుండ్లపెల్లి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొడపర్తి రవిలను మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్ నియమించారు. ఈ మేరకు కాటారం మండల కేంద్రంలో గల జడ్పి క్యాంప్ కార్యాలయంలో వీరికి నియామక పత్రాన్ని జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు, రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆమె సూచించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ కోసం పని చేస్తానని అశోక్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ఉమ్మడి నిర్ణయం త్వరలో ప్రకటిస్తాం



**వరంగల్ వాయిస్, కురవి :** మండల కేంద్రంలోని గుడి సత్రంలో శుక్రవారం సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి 'మాలోత్ సురేష్ నాయక్' అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్, జాతీయ కోర్ కమిటీ సభ్యుడు ధారవత్ మోతిలాల్ నాయక్, మహిళా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాకావత్ పద్మాబాయి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు హనుమ నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భూక్య నరేష్ నాయక్ సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో తీసుకున్న ఉమ్మడి నిర్ణయాలు రాబోయే ఎన్నికలలో సేవాలాల్ సేన ఎవరికి మద్దతు ఇవ్వాలో ఉమ్మడి నిర్ణయం తీసుకుంటుందని,ఆ నిర్ణయాన్ని త్వరలో సేవాలాల్ సేన నియోజకవర్గంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ప్రకటిస్తామని అన్నారు. ఈ రోజు భవిష్యత్తు రాజకీయాలపై చర్చించడం జరిగిందని, ఏది ఏమైనా డోర్నకల్ నియోజకవర్గంలో సేవాలాల్ సేన ఎవరికి మద్దతిస్తుందో వారిదే గెలుపు అని అన్నారు. తండాలలో అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఏ పార్టీ సభ్యులు అయినా సేవాలాల్ సేన డిమాండ్లకు ఏకీభవించాల్సిందేనని అన్నారు. అదే విధంగా త్వరలో జరిగే సభలో ఉమ్మడి నిర్ణయం తీసుకొని మద్దతు ప్రకటిస్తామని అన్నారు. నేటి సమావేశంలో నియోజకవర్గంలోని 6మండలాల అధ్యక్షులు, మహిళా సేన, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొని చర్చించామని అన్నారు. సేవాలాల్ సేన ఒక ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేస్తోందని, దాన్ని ఎవరైతే అమలు చేస్తారో వారికే సేవాలాల్ సేన మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్గనైజరీ కమిటీని ఏర్పాటు చేశామని, ఎన్నికలలో ఆ కమిటీతో అన్ని తండాలలో విస్తృతంగా పర్యటిస్తామని అన్నారు. అతి త్వరలో వేలాదిమందితో సేవాలాల్ సేన ప్రజా దర్బార్ సభను కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి జర్పుల బాలు నాయక్, మహిళ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జి బాయి, డోర్నకల్ మండల అధ్యక్షుడు భూక్య బాలు నాయక్, డోర్నకల్ మండల గౌరవ అధ్యక్షుడు తేజావత్ లక్ష్మణ్ నాయక్, సీరోలు మండల అధ్యక్షుడు బానోత్ అఖిల్ నాయక్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్, కురవి మండల నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్, డోర్నకల్ చాంప్ల తండా సర్పంచ్ పాండు నాయక్, కృష్ణ నాయక్, వినోద్ నాయక్, శంకర్ నాయక్, మాలోత్ బాబు నాయక్, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# సరస్వతీ రూపంలో అమ్మవారు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శాయంపేట మండల కేంద్రంలో ఎస్పీటీ యూత్ వారు ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి విగ్రహ దాత శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ సామల భిక్షపతి రాజమణి దంపతులు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మామిడి శివ సాయి గణపతి పూజ, నవగ్రహ, మండప పూజా, అమ్మవారికి కుంకుమ పూజ, దేవి అష్టోత్తరాలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్ పీ టీ యూత్ సభ్యులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, 63వ డివిజన్ తిలక్ నగర్ లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మిట్టపల్లి రవీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షుడు భద్రకోట రంజిత్ కుమార్, మైనార్టీ నాయకులు ఎండి సోనీ, పసునూరి మనోహర్, తిలక్ నగర్ సభ్యులు విష్ణు మూర్తి, కొట్టే అనిల్, మహేందర్, సింగారపు రమేష్, వేణు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన చెన్న వజ్రమ్మ, బొగం సాయిలు, గజ్జి కృష్ణ సాగర్ లు వివిధ కారణాల తో మృతి చెందగా శుక్రవారం పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి వారి చిత్రపటాలకి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతి కి గల కారణాలని అడిగి తెలుసుకొని వారి కుటుంబ పరామర్శించారు. అదే విధంగా ఇటీవల అనారోగ్యానికి గురైయ్యి విశ్రాంతి తీసుకుంటున్న నడికూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుగాల సదానందంను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాలకుర్తి సదానందం, నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు బొల్లె భిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, మచ్చ రవీందర్, తిప్పర్తి సాంబశివ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు ఇనుగాల ఐలోని, ప్రధాన కార్యదర్శి అల్లే మహేందర్, నడికూడ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాసమల్ల మల్లికార్జున్, యూత్ అధ్యక్షుడు కోడెపాక నరేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అందరి తెలంగాణగా నిర్మించుకుందాం

## బీఎస్పీ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొందరి తెలంగాణగా మారిన రాష్ట్రాన్ని బీఎస్పీ మేనిఫెస్టో అందరి తెలంగాణగా మార్చనుందని బీఎస్పీ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)గ్రేటర్ వరంగల్ నగర కమిటీ అధికార ప్రతినిధి మార్క రాహుల్ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ లో బీఎస్పీ మేనిఫెస్టో పై విస్తృత ప్రచారం కల్పించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునిల్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి మాదారపు రవికుమార్ హాజరై మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు బహుజన భరోసా మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. బహుజనుల విముక్తి లక్ష్యంగా పని చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రజలకు అద్భుతమైన పది హామీలు ప్రకటించారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణను, అందరి తెలంగాణ చేయడమే ఈ మేనిఫెస్టో లక్ష్యమని పార్టీ వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్ తెలిపారు. రాష్ట్ర అవతరణ అనంతరం నిర్లక్ష్యం చేయబడ్డ సమూహాలకు ఎలాంటి "పథకాలు కావాలో, ఎంత బడ్జెట్ అవసరమో బీఎస్పీ ఈ మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా పేర్కొన్నదన్నారు. విద్యార్థులు, యువతతో పాటు బహుజనులైన బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనారిటీలు, మహిళల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా బీఎస్పీ ఈ మేనిఫెస్టో రూపొందించిందని, ఇప్పటికే తమ మేనిఫెస్టోలను ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే భిన్నంగా సరికొత్త వ్యూహాలతో బీఎస్పీ ముందుకు పోతుందని పేర్కొన్నారు. తప్పకుండా తెలంగాణ ప్రజల మనసులను గెలుచుకునేలా ఈ మేనిఫెస్టో ఉందని, ప్రజల నుంచి చాలా మంచి స్పందన వస్తుందని తెలిపారు. కొందరి గుపిట్లో ఉన్న తెలంగాణను అందరి తెలంగాణగా నిర్మించుకుందామని, ఏనుగు గుర్తును గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళ కన్వీనర్ బోసు రాజేశ్వరి, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చాతల్ల వేణుగోపాల్, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ లత, గ్రేటర్ వరంగల్ నగర కమిటీ అధ్యక్షుడు వేల్పుల శంకర్, ఉపాధ్యక్షుడు ధనరాజ్, అధికార ప్రతినిధి మార్క రాహుల్, జనరల్ సెక్రటరీ కందుకూరి యువ కిషోర్, సెక్రటరీ మామిడి నాగరాజు, సాయిలు శ్రీను, మంద రాజు, రాకేష్ రెడ్డి, కుమార్ యాదవ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ గుడిలో బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, కాటారం :** మంథని శాసనసభ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా నిలిచిన పుట్ట మధుకర్ ను గెలిపించాలని మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు కోరారు. ఈ మేరకు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల దత్తాత్రేయ దేవాలయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడానికి ప్రారంభం నేపథ్యంలో పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలన మళ్లీ రావాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి అశోక్, వీరగాని కిరణ్ గౌడ్, ఏడుకొండలు, బోడ తిరుపతి, తులసి, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# 'నల్లు'కు వన్నాల శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ శాసన సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనా రెడ్డి త్రిపుర గవర్నర్ గా నియమితులైన సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసన సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వన్నాల శ్రీరాములు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వన్నాల వెంట బీజేపీ సీనియర్ నాయకులు వంగాల సమ్మిరెడ్డి ఉన్నారు.

# పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలి

## పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శుక్రవారం స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ మేనిఫెస్టోను ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారన్నారు. అదేవిధంగా ఇప్పుడు నూతనంగా రూపొందించిన మ్యానిఫెస్టోతో సబ్బండ వర్గాల అభివృద్ధికి పాటుతామని పేర్కొన్నారు. దీనిలో ఎవరైతే దారిద్యరేఖకు దిగువన ఉన్న పేదలకు ఇన్సూరెన్స్ సౌకర్యం, అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ ధర రూ.400, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం చక్కటి మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. ప్రజలందరూ మూడోసారి ముఖ్యమంత్రి గా కేసీఆర్ ను అదేవిధంగా మంథని నియోజకవర్గంలో పుట్ట మధుకర్ ను ఎమ్మెల్యేగా గెలిపించి మంథని ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అన్నారం గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ఎల్లయగూడెం గ్రామం బీఆర్ఎస్, బీజేపీ నుంచి పలువురు నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో భాష బోయిన మహేందర్, జనార్ధన్, పానుగంటి కొమురయ్య, కర్రె మురళి, అలువాల లక్ష్మీ నర్సయ్య, అలువాల సుధాకర్ లు ఉన్నారు. వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకుల కనకమల్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరోద్దీన్, అక్కల్ చెడ సర్పంచ్ తూటి పావని రమేష్, చిప్ప లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, బాషబోయిన వెంకటేశ్వర్లు, భిక్షపతి, గంధం బుచ్చి రాములు, నూకల భాషాబోయిన రమేష్, అక్కల్ చెడ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, భూక్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని డివిజన్ 26, గిర్మాజీపేట ఎల్లమ్మ దేవాలయం నుంచి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రజలకు కలిగిన మేలును వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మరో మారు బీజేపీ ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసహనంతో, వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే వరంగల్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నగరంలో ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారికి అందుబాటులో లేకుండా పోయాడన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం స్థానిక ఎమ్మెల్యేపై ఎంత వ్యతిరేకత వున్నదో అర్థమవుతున్నదన్నారు. వరంగల్ తూర్పులో ఈ సారి తప్పకుండా కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు వంటి అనేక పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకుల అనుచరులకు మాత్రమే ఇచ్చారని, నిజమైన పేద ప్రజలకు ఇవి అందడం లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, కాటారం:** అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గంట్లకుంట, కొత్తపల్లి తండాలలో గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 650లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. బస్సులను తనిఖీ చేశారు.

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సర్పంచ్ కుండె మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కల్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్, రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, దళిత బంధు, బిడ్డి నిర్మాణం కోసం నిధులు మంజూరు, ఎల్ఓసీలు, సీఎం రిలీఫ్ ఫండ్, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డయాలసిస్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సెంటర్ లైటింగ్స్, మెడికల్ కాలేజ్ లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిందన్నారు. వాటిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకవెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని రెండో సారి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తి నాయక్, మండల రైతు కోర్డినేటర్ బుర్రి తిరుపతి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రఫీ, జిల్లా రైతు కోర్డినేటర్ తుటి శ్రీనివాస్, మండల యూత్ కన్వీనర్ కంది కృష్ణ చైతన్య, ఎంపీటీసీ దారవత్ శ్రీనివాస్, సర్పంచ్ అనుముల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రారెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరా మరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమార స్వామి, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రసమల్ల సతీష్, గొడిశాల సురేందర్, గట్ల రాంబాబు, బాలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఘనంగా నిర్వహించండి

## తూర్పు ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు కోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ను కలిసి బతుకమ్మ, దసరా వేడుకలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి గతంలో అధికారికంగా ప్రభుత్వం నిర్వహించేదని, ఇప్పుడు ఎన్నికల కోడ్ ఉండడం వలన అందుకు అయ్యే ఖర్చు ఎంతున్న నా వ్యక్తిగతంగా ఇస్తానని హామీ ఇచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు రావణవధకు బొమ్మ, బాంబులు, బతుకమ్మ లైటింగ్, సౌండ్స్, స్టేజిస్ మొదలగు ఏర్పాట్లకు సుమారు రెండు లక్షల యాభై వేలు అవుతాయని కోరగా మొత్తం రూ. 2,50,000 ఎమ్మెల్యే ఇస్తానని చెప్పడం తో ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షుడు విజయ్, ఇంచార్జి బిల్ల రవి, ఉత్సవ కమిటీ నాయకులు రాంబాబు, కర్ణాకర్, ఉమేష్, శివ, గన్నారపు రమేష్ ధర్మరాజు, అరుణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పూదరి వరప్రసాద్ గౌడ్‌కు జాతీయ అవార్డు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఆల్ ఇండియా బహుజన రైటర్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ వారు న్యూ ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గీతా కార్మికుల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన హుస్నాబాద్ పట్టణ యువకుడు, గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు పూదరి వరప్రసాద్ గౌడ్ కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేషనల్ అవార్డు 2023 సంవత్సరానికి గాను బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, సొసైటీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యన్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. బడుగుల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ తొలి యోధుడు సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లు గీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తూ, గీత కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ అర్హులైన వారికి పెన్షన్లు, బీమా సౌకర్యం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్న జాతీయ అవార్డు గ్రహీత పూదరి వరప్రసాద్ గౌడ్ కు బీఎస్ఏ మెమోరండం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 27రాష్ట్రాల నుంచి సుమారుగా 1000మంది డెలికేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనట్లు వెల్లడించారు. కాగా తన సేవను గుర్తించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక చేసిన రాధాకృష్ణ, అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు సంపత్ లకు అవార్డు గ్రహీత పూదరి వరప్రసాద్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. అవార్డు అందజేసిన వారిలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మాన్వీర్ సింగ్ పచ్చా, నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌతం, బహుజన సాహిత్య అకాడమీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణది



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వులను పూజించే సంస్కృతి గల పండుగ బతుకమ్మ పండుగని అలాంటి గొప్ప సంస్కృతి గల రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్, గ్రామ మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'బండి' చూపు పాలకుర్తి వైపు

## సుధాకర్ గౌడ్‌కు కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులు

## బీసీ అభ్యర్థి అయితే గెలుపు ఖాయం అన్న సంకేతాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణలో బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్. ఇప్పటికే 33 అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించేందుకు ఆపార్టీ కృతనిశ్చయంతో ముందుకెళుతోంది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానకి చెందిన బండి సుధాకర్ గౌడ్ పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. బీసీ ఓటర్లు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి తన పేరును పరిశీలించాలని సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులు మెండుగా ఉన్న ఆయన ఖచ్చితంగా టికెట్ తనకే వస్తుందన్న ధీమాతో ఉన్నారు. తాను పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి తగిన ప్రాధాన్యం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తా..

కాంగ్రెస్ పార్టీలో బండి సుధాకర్ గౌడ్ 1989 నుంచి పనిచేస్తున్నారు. తన సేవలను గుర్తించి తనకు టికెట్ కేటాయిస్తే ఈసారి పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తానంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 1989లో వరంగల్ జిల్లా ఎన్ఎస్ యూఐలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడి ఎన్నికై 1991లో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1994లో హైదరాబాద్ సిటీ యూత్ కాంగ్రెస్ కమిటీకి వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1998లో ఏపీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా ఉన్నారు. 2001లో వరంగల్ జిల్లా పంథిని(వి) సర్పంచ్‌గా ఎన్నికైన సుధాకర్ గౌడ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పనిచేశారు. 2006లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇదే సంవత్సరంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఏఐసీసీ 82వ సర్వసభ్య సమావేశానికి మీడియా కోఆర్డినేటర్‌గా క్రీయాశీలక పాత్ర పోషించారు. విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో ఏఐసీసీ, పీసీసీ నాయకత్వం నుంచి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం 2012లో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన "ఇందిరమ్మ బాట" కార్యక్రమానికి కూడా మీడియా కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఇవే కాక పశ్చిమ బెంగాల్‌లో పంచాయత్ రాజ్ అభివృద్ధి నమూనా అనే అంశంపై అధ్యయనం చేశారు. అప్పట్లో పంచాయత్ రాజ్ శిక్షణ కోసం ఎంపిక చేసిన కొద్ది మంది సర్పంచులలో బండి సుధాకర్ గౌడ్ ఒకరు. ఆ తర్వాతం జాతీయ గ్రామీణ ఉపాధిపై జిల్లా స్థాయి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుతం జనగాం జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. గతంలో పీసీసీ మీడియా కన్వీనర్ కమిటీ కార్యదర్శిగా, మంథని అసెంబ్లీ నియోజకర్గంలో డిజిటల్ సభత్వం కోఆర్డినేటర్‌గా, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. రచ్చబండ వరంగల్ డిక్లరేషన్ కోసం నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐనవోలు మండలానికి కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా పార్టీ కోసం పనిచేశారు.

**ప్రొఫైల్**

- పేరు : బండి సుధాకర్ గౌడ్
- తండ్రి పేరు : కీ.శే.కొమురయ్య
- కులం : బీసీ (బి)-గౌడ్
- పుట్టిన తేది : 16-05-1974
- అర్హతలు : బీఏ, పీజీ, డిప్లొమో ఇన్ రూరల్ డెవలప్ మెంట్
- చిరునామా : పంథిని, ఇనవోలు (మండలం) వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం

# చదువుల తల్లి సరస్వతి దేవిగా అమ్మవారు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ శృంగేరి శారద పీఠాధీశ్వరులు, జగద్గురువులు భారతీ తీర్థ మహాస్వామి, విధుశేఖర భారతి స్వామి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ శృంగేరి సాంప్రదాయంలో వరంగల్ శ్రీ శృంగేరి శంకరమఠంలో జరుగుతున్న శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం చదువుల తల్లి సరస్వతి దేవిగా శ్రీ శారద అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. అమ్మవారు జన్మ నక్షత్రం మూల నక్షత్రం కావడంతో శుక్రవారం ఉదయం ప్రధాన అర్చకులు సంగమేశ్వర జోషి, అర్చకులు చంద్రశేఖర్ శర్మ, సోమశేఖర్ శర్మ, విశాల్ శర్మ, వివేక్ శర్మలు గోపూజ, గణపతి పూజ, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి పూజ అనంతరం శ్రీ శారద అమ్మవారినీ సరస్వతి రూపంలో అలంకరణ చేసి విశేష పూజలు చేశారు. బండారు సుమంత్ కుమార్-సుకన్య దంపతులు సరస్వతి హోమం నిర్వహించారు. మహా మంగళారతులు అనంతరం శ్వేత పద్మాన్ని అధిష్టించి వీణ, దండ, అభయ ముద్ర తో సరస్వతి దేవిగా శ్రీ శారదా దేవి అమ్మవారు దర్శనమివ్వడంతో జై సరస్వతి మాతాకీ జై అంటూ భక్తులు చేసిన సరస్వతి దేవినామస్మరణతో శంకరమఠం ఓలలాడింది. మూల నక్షత్రం రోజు అమ్మవారిని దర్శించుకోవడం వల్ల బుద్ధి వికాసం, విద్యా లాభం కలుగుతాయని విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని సరస్వతి దేవిని విశేష సంకల్ప పూజలు చేసి అమ్మవారిని వీక్షించి తన్మయత్వం చెందారు. ఉదయం నుంచే వీణ దారిని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శ్రీ శంకర సేవా సమితి సభ్యులు మదన్మోహన్,



రామారావు, రాజేంద్రప్రసాద్, దేవేందర్, మహిపాల్, రవీందర్, రాజు, సర్వేశ్వర్, సంధ్యారాణి, రోజా, రమాదేవి, పద్మ, కళ్యాణి తదితరులు భక్తులకు సేవలు అందించారు. మహా అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం జగన్మోహన్ శర్మ రాజేశ్వరి దంపతులు సుహాసినిలతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు.. అలాగే పౌరాణిక కోవిదులు అన్నావా సోమశేఖర శర్మ శ్రీదేవి భాగవత పురాణం ప్రవచనం, శ్రీహరి విజయ శ్రీ వీణ వాద్య కచేరి భక్తులను ఆలరించింది.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన పద్మశాలి కులస్తులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట మండలం బండావుతాపురం గ్రామానికి చెందిన సుమారు 50మంది పద్మశాలి కులస్తులు శుక్రవారం హనుమకొండలోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే అరూరి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే అరూరి రమేష్ కు గ్రామ పద్మశాలి కులస్తులు సంపూర్ణ మద్దుతు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మిత్కుల సోమరాజు, లింగబత్తిని బాలరాజు, విద్యా సాగర్, పుష్ప చారీ, వెంకటా చలం,



నర్సింహ రాములు, రాజశేఖర్, రాజేంద్ర ప్రసాద్, రామకృష్ణ, అశోక్, వెంకటేశం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో483పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 1034. బ్యాలెట్ యూనిట్లు, 800కంట్రోల్ యూనిట్లు, 785 వివిప్యాట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు కు 25% , వివిప్యాట్ లు 40 శాతం అదనంగా కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేశామని తెలిపారు. మన దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వాటిలో ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధించారని, ఈవీఎం యంత్రాలపై అనవసరపు వద్దంతులు, అపోహలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకోని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవీఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళు ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని పేర్కొన్నారు.

అభ్యర్థులు నామినేషన్స్ దాఖలు చేసేటప్పుడు ఫామ్ 26 ని జాగ్రత్త గా నింపాలన్నారు. ఫామ్ లోపేర్కొన్న ఖాళీలను పూర్తిగా నింపాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నూతన ఓటరు నమోదు గడువు అక్టోబర్ 30వరకు నిర్దేశించిందని, ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులు ఉంటే వెంటనే పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్ డీఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేమీ లేదు




## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్ స్టాలిన్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి తొమ్మిది ఏండ్లలో చేసిందేమి లేదని, విద్యకు బడ్జెట్ లో కనీస నిధులు కేటాయించలేక పొయిందని, విద్యావ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, పాఠశాలలు, కళాశాలల్లో సరిపడా సిబ్బంది లేరని అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా ప్రజలు ముందుకు రావాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హాసన్ పర్తి కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా నద్దునూరి అశోక్ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ఆంధ్ర పాలకుల కన్నా తక్కువ నిధులు కేటాయించి విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విద్యను ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్ర చేస్తుందని, పేద, మధ్య తరగతి విద్యార్థులకు రానున్న రోజుల్లో విద్య అందని ద్రాక్షగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగంలో 23వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులకు రూ.5వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కరువయ్యాయన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలు సమస్యల నిలయాలుగా మారాయని మండిపడ్డారు. విద్యార్థుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వానికి రాన్నున ఎన్నికల్లో ప్రజలు, యువత తగిన బుద్ధి చెప్పాలని, ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, రెహమాన్, బానోత్ రాఘురాం, కాసోజ్ నాగజ్యోతి, సి.రాజు, ఎన్ సత్యా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాషబోయిన సంతోష్, వుట్కూరి ప్రణీత్ గౌడ్, ల్యాదాల్ల శరత్, లోకేష్, జోసెఫ్, జనార్ధన్, అన్వర్, మురళి కృష్ణ, సన్నీ గౌడ్, ఆంజనేయులు, సాయి, రవితేజ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సీ-విజిల్

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘన లో పౌరుని చేతిలో సీ-విజిల్ మొబైల్ యాప్ ఒక బ్రహ్మాస్త్రం అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సీ-విజిల్ మొబైల్ ఆప్, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలో భాగంగా ప్రజలకు చైతన్యం ఫిర్యాదులకు, టోల్ ఫ్రీ నెంబర్1950, కరపత్రాలు, గోడ ప్రతులను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ఆప్ ఆధునీకరించి ఫ్లయింగ్ స్క్వాడ్ తో అనుసంధానం చేయడం వల్ల ఎన్నికల ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు ఫిర్యాదులు ఈ యాప్ అప్లోడ్ తో 100నిమిషాల వ్యవధిలో దర్యాప్తు చేసి ఫిర్యాదు దారుడు తెలుసుకొనే విధంగా ఈ ఆప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీ-విజిల్ మొబైల్ ఆప్ ద్వారా ఇప్పటివరకు 16 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ఆప్ పై మరింత ప్రజల్లో మరింత ప్రాచుర్యం కల్పించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రశాంత, పారదర్శక ఎన్నికలే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును డబ్బు, మద్యం అక్రమ బట్వాడా, ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తాయని ఉచిత బహుమతులకు ప్రజాస్వామ్యంలో విలువైన ఓటు హక్కును ప్రజలు అమ్ముకోవద్దన్నారు. స్వేచ్ఛ, నిష్పాక్షిక ఎన్నికలు జరగాలంటే ఓటర్ లో చైతన్యం రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి, వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, ఆర్డీవో వాసు చంద్ర, స్వీప్ జిల్లా నోడల్ అధికరి నర్సింహమూర్తి, ఎన్నికల విభాగం తహసీల్దార్ విశ్వ నారాయణ, సంబంధిత వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్ ఆధ్వర్యంలో కొండా దంపతుల ఆదేశాల మేరకు వరంగల్ నగర మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ నారగోని స్వప్న గౌడ్ సూచనల మేరకు వద్దకొండ ప్రవళికను డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించినందుకు కొండా దంపతులకు, వరంగల్ సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళి గౌడ్ కు, నలగొండ రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. మహిళా నాయకులు మమత, మల్లమ్మ, రజిత, స్వప్న, మౌనిక, విజయ, రేఖ, రజిని, ఐలమ్మ, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో కి చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కొండా దంపతుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

# భవనం పైనుంచి పడి తాపీ మేస్త్రి మృతి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ప్రమాదవశాత్తు భవనం పై నుంచి పడి తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దుగ్గొండి మండలం నాశినపల్లి గ్రామానికి చెందిన ములుక విద్యాసాగర్ (55) తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. రోజువారీ వృత్తిలో భాగంగా మండలంలోని జల్లి గ్రామంలో మహమ్మద్ బాబు పాషా నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులు చేపట్టడానికి శుక్రవారం ఉదయం వచ్చాడు. గోవా తాళ్లు వేసుకొని భవనానికి ప్లాస్టరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జారీ పై నుంచి కింద పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుడి కుమారుడు ములుక శివప్రసాద్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని నర్సంపేట పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

# ఎన్టీఆర్‌కు అరుదైన గౌరవం

ఆర్ఆర్ఆర్'లో కొమురం భీమ్ పాత్రతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. ఇప్పుడు తారక్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆస్కార్ యాక్టర్స్ బ్రాంచ్‌లో సభ్యత్వం సాధించారు. నెట్టింటి ఈ వార్త వైరల్ అవుతోంది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ ఆర్ట్స్ కొత్త సభ్యులను ఎంపిక చేసింది. అందులో ఎన్టీఆర్ పేరును అధికారికంగా ప్రకటించింది. 'డెడికేషన్ కలిగిన నటీనటులు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని ఆకర్షించారు. తెరపై తన నటనతో అభిమానులను సొంతం చేసుకున్నారు. అద్భుతమైన నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. అలాంటి గొప్ప నటీనటులను 'యాక్టర్స్ బ్రాంచ్'లోకి ఆహ్వానిస్తున్నాం' అని అకాడమీ ఇనస్టాగ్రామ్ వేదికగా పేర్కొంది. తారక్‌తోపాటు మరో నలుగురు హాలీవుడ్ నటులకు కూడా ఇందులో స్థానం కల్పించింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు తారక్‌కు అభినందనలు చెబుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర'లో చిత్రంలో నటిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మొదటి భాగం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇందులో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ విలనగా కనిపించనున్నారు. దీనితో పాటు హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్2'లో ఎన్టీఆర్ నటిస్తున్న విషయం తెలిసిందే!





## ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదు

విశ్వనాయకుడు కమల్‌హాసన్ కూతురిగా సినిమాల్లో ఎంట్రీ ఇచ్చినా.. స్వతహాగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది శ్రుతీహాసన్ అంతే కాదు సంగీత దర్శకురాలిగా గాయనిగా రాణిస్తూ, మల్టీ టాలెంటెడ్ పర్సన్ అనిపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతీ తరచూ అభిమానులతో టచ్లో ఉంటారు. తాజాగా శ్రుతీహాసన్‌కు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె రాజకీయ రంగం ప్రవేశంపై ఆసక్తికరంగా ఉందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై పలు సందర్భాల్లో క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా మరోసారి ఇదే ప్రశ్న శ్రుతీకి ఎదురైంది. కోయంబత్తూర్‌లో ఓ వేదికపై మీడియాతో మాట్లాడుతుండగా ఓ విలేకరి రాజకీయాలపై ఆసక్తి గురించి ప్రస్తావించారు. దీనికి శ్రుతీ సమాధానమిచ్చారు. ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచన లేదని చెప్పారు. సినిమా, నటన ఇవే తనకు ఆసక్తికర విషయాలని చెప్పారు.ప్రస్తుతం శ్రుతీహాసన్ తెలుగు, తమిళ, హిందీ భాషల చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రభాస్ సరసన నటించిన 'సలార్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అంతే కాదు 'ది ఐ' అనే హాలీవుడ్ చిత్రంలోనూ అవకాశం అందుకొంది శ్రుతి. దీని గురించి ఆమె మాట్లాడుతూ "భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. అయితే నాకు చిన్న, పెద్ద సినిమాలనే తేడా లేదు. మంచి కథను ప్రేక్షకులకు అందించాలి. నటిగా అదే నా లక్ష్యం. తాజాగా నేను చేసిన మ్యూజిక్ ఆల్బమ్‌ను త్వరలో విడుదల చేస్తాను" అని శ్రుతీహాసన చెప్పారు.

## లియో సినిమాకు ముగ్గురు భామలు

తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది కీర్తిసురేశ్. ఈ భామతోపాటు రెండు భాషల్లో మంచి క్రేజ్ ఉన్న తారల్లో ముందువరుసలో ఉంటారు ఐశ్వర్యలక్ష్మి, కల్యాణి ప్రియదర్శన్. ఎప్పుడూ ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే ఈ ముగ్గురు హీరోయిన్లు సరదాగా సినిమాకెళ్లారు. ఇంతకీ వీళ్లంతా ఏ సినిమా వెళ్లారనే కదా మీ డౌటు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన లియో. ఈ చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. చెన్నైలోని వెట్రి థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షోకు వెళ్లారు. ఈ సందర్భంగా థియేటర్‌లో సీట్లలో కూర్చొని సెల్ఫీ దిగారు. ఇప్పుడి సెల్ఫీ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.




## తండ్రి సినిమాలో కూతురు ఎంట్రీ

**జనవరిలో 'పఠాన్', తాజాగా 'జవాన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించారు బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ . ప్రస్తుతం ఆయన తదుపరి చిత్రంతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన సుహానా ఖాన్‌తో కలిసి ఓ థ్రిల్లర్ చిత్రంలో నటిస్తునట్లు బాలీవుడ్ మీడియా చెబుతోంది. ఇంకా టైటిల్ ఖరారు చేయని సుజోయ్ ఘోష్ తెరకెక్కిస్తున్నారు. షారుక్, సుహానా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే ఏడాది నవంబరులో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పనులు స్క్రిప్ట్ దశలో ఉంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమాకి యాక్షన్ సన్నివేశాలను దాదాపు 6 నెలలపాటు విదేశాల్లో చిత్రీకరించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం షారుక్ 'డంకీ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.**





# దసరా ఉత్సవాలకు..కోడ్ ఎఫెక్ట్

**సహకరించని అధికారులు**

**ఆందోళనలో ఉత్సవ కమిటీలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మైసూర్ తర్వాత అదే స్థాయిలో నగరంలోని రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ గా మారనుందా..? అంటే అవుననే సమాధానమే వస్తుంది. నగర ప్రజలే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన వేల మంది హాజరయ్యే ఈ ఉత్సవాలపై అధికారులు ఎలా స్పందిస్తారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ప్రతి ఏడు నిర్వహించుకునే బతుకమ్మ పండుగను రాష్ట్ర పండువగా ప్రభుత్వం గుర్తించినందున వీటిని నిర్వహించుకునేందుకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవంటూ కరీమాబాద్ దసరా ఉత్సక కమిటీ ప్రకటిస్తుంది. శుక్రవారం కరీమాబాద్ లోని ఆదర్శ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు ఎలాంటి కోడ్ ఎఫెక్ట్ ఉండదంటూ వెల్లడించారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూనే ఉత్సవాలు నిర్వహిస్తామంటూ ప్రకటించారు. దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వం సహకరించకపోయినా దాతలు, ప్రజల సహాయ సహకారాలతో గతంలో కంటే మిన్నగా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. వివిధ ప్రాంతాలనుంచి జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కమిటీ కోశాధికారి మండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ దసరా ఉత్సవ కమిటీకీ రాజకీయాలతో సంబంధం లేదన్నారు. వ్యక్తిగతంగా వివిధ పార్టీల్లో సభ్యులు ఉన్నప్పటికీ దసరా ఉత్సవాలు ప్రజల విశ్వాసంతో కూడుకున్నవన్నారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలకు బ్రేక్ వేసినట్లు వెల్లడించారు.

**23న దసరా..**

ఈ నెల 22న ఉర్సు రంగలీల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ గౌడ్ ప్రకటించారు. అదే విధంగా ఈ నెల 23 సోమవారం దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అయితే దసరా పండుగ విషయంలో కొంత సందిగ్దత ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన విధంగానే పండుగ నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్స కన్వీనర్ వొడ్నాల నరేందర్, ట్రస్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, గోనే రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, వొగిలిశెట్టి అనిల్ కుమార్, పొగాకు సందీప్, దామరకొండ వెంకటేశ్వర్లు, బొల్లం రాజు, బొల్లం మధు, బొమ్మల అంబేద్కర్, నాగపురి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యువకుడు కథానాయకుడు కావాలి

**అప్పుడే కేసీఆర్ కనపడకుండా పోతాడు**

**కారు పంచార్ చేసి ఇంటికి పంపాలి**

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా బీజేపీలో చేరికలు**

**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రతి యువకుడు కథానాయకుడు అయినపుడే అవినీతి కేసీఆర్ కనపడకుండా పోతాడని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పరకాల, నడికూడ, దామెర మండలాలకు చెందిన 500 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని జీఎస్ ఆర్ గార్డెన్ లో బీజేపీ చేరికల కార్యక్రమాన్ని పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ గ్రామ గ్రామాణ యువకులు కథానాయకులు అయితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడైన కేసీఆర్ కనపడకుండా పోతాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు కాకతీయుల కాలంలో ఎన్నో చెరువులను తవ్వించిన ఘనత ఉందని, వాటన్నిటిపైన మిషన్ భాగిరథ పేరుతో కేసీఆర్ నాలుగు జేసీబీలు, రెండు ట్రాక్టర్లతో మట్టి అమ్ముకొని తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ వస్తే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి అనుకుంటే కేసీఆర్ కుటుంబంలో ఆరు ఉద్యోగాలు వచ్చాయని మనందరికీ మొండి చెయ్యి చూపెట్టాడని ఎద్దేవా చేశారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకుంటే ప్రతి పరీక్ష వాయిదా వేస్తూ పిల్లల జీవితాలు ఆగం చేస్తున్నాడని మండి పడ్డారు. మొన్నటికి మొన్న కానిస్టేబుల్ ఉద్యోగాలు కోర్టులో స్టే తెప్పించి ఆపి విద్యార్థుల జీవితాలను ఆగం చేశాడని దుయ్యబట్టారు. ఆ రోజుల్లో రూ.200 పింఛన్ వస్తే గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండేవి కాదని, ఈ రోజు రూ.2000 పింఛన్ ఇస్తే అవి బెల్ట్ షాపుల ఖాతాలోకే పోతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో వెలిసిన బెల్ట్ షాపుల ఘనత మన కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రెండువేల పింఛన్ తో ఆలుమగలకు, అత్త కోడల్లకు పంచాయితీ అవుతున్నాయని, బీజేపీ అధికారంలోకి రాగానే ఒక ఇంటిలో ఇద్దరికీ పింఛన్ ఇచ్చే బాధ్యత మాది అని గుర్తు చేశారు. కేసీఆర్ ను ఎట్ల ఓడించాలో ప్రజలందరూ ఆలోచించి తీర్మానం చేసుకోవాలన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలో తన అనుచరులను కూడా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ లు కట్టించాడని ప్రశ్నించారు. ఇలాంటి ఎమ్మెల్యే పరకాలకు అవసరం లేదన్నారు. గరీబోళ్ల కోసం పనిచేసే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో ఓటుకు పదివేలు ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డిని ఓడించడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, దేవునూర్ మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్ ఆత్మకూరు అధ్యక్షుడు ఇరుసట్ల సదానందం, దామర అధ్యక్షులు జంగిలి నాగరాజు, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, జిల్లా అధికార ప్రతినిధి గట్టిగొప్పుల రాంబాబు, బాసాని సోమరాజు, పరకాల కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, పాలకుర్తి తిరుపతి, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్, ఆకుల రాజేందర్, గోదాసి చిన్న, నడి కూడా ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, దుబాసి వెంకటస్వామి, దండు సురేష్, సంగపురుషోత్తం, నాగెల్లి రంజిత్, దారుణ నారాయణదాసు, బలభద్ర రాజు, మంద రామేశ్వర్, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ యూనివర్సిటీలో బైక్ రేస్

**అదుపుతప్పి రెండు బైకులు ఢీ**

**ఇద్దరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు**





**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రా గాయాలు అయినట్లు తెలిసింది. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మద్యం మత్తులో ఉన్న విద్యార్థులు బైక్ రేసింగ్‌లో పాల్గొనడంవల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అతివేగంగా ప్రయాణిస్తూ రెండు బైక్‌లు ఢీకొనడంతో విద్యార్థులు చెల్లాచెదురుగా పడిపోయారు. యూనివర్సిటీలో ప్రమాదం జరుగడంతో వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. అయితే ఇలాంటి ప్రమాదాలు జరుగడం ఇక్కడ కొత్తేమీ కాదంటున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయంటున్నారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు విచ్చలవిడిగా మద్యం తాగుతూ బైక్ రేసులు నిర్వహించడం ఇక్కడ పరిపాటిగా మారాయని పలువురు విద్యార్థులు వెల్లడించారు. యూనియర్సిటీ యాజమాన్యం కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడతో ఇలాంటి ప్రమాదాలు నిత్య కృత్యంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# ఓటరు చైతన్యంపై అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ (తూర్పు)106-నియోజక వర్గ పరిధిలోని లక్ష్మీపురం సీఆర్ పీలో శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి.లు), ఓ.బి.లకు ఎస్.వి.ఈ.ఈ.పి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)-2023 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహ మూర్తి ఆర్.పి.లు, ఓ.బి.లకు ఎన్నికల నియమావళి, ప్రక్రియపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక బృందాలకు ఆర్.పి.లు, ఓ.బి.లు ఓటు హక్కుపై చైతన్యం కలిగిస్తూ ఓటు ప్రాధాన్యతపై అవగాహన కలిగించి ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం సీఓలు, ఆర్.పిలు, ఓబీలచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహమూర్తి, నియోజక వర్గ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, టీఎంసీ రమేష్, సీఓలు రమా దేవి, రజిత, రాజ్ కుమార్, ఖలీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే అనుమతులు: బల్దియా కమిషనర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిబంధనలు పాటిస్తేనే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. అపార్ట్మెంట్లు, బహుళ అంతస్థుల భవనాల నిర్మాణాల అనుమతుల కోసం టీఎస్-బి పాస్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన నేపథ్యంలో శుక్రవారం కమిషనర్ బల్దియా పరిధిలోని కంచర కుంట, బాలసముద్రం, పోచమ్మ మైదాన్, దేశాయి పేట, ఓ సిటీలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్పించిన దరఖాస్తులో సూచించిన నక్షా(ప్లాన్)ప్రకారం నిర్మాణాలు జరగాలని, సెట్ బ్యాక్ లు ఉండేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరు కూడా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. టీఎస్-బి పాస్ లో దరఖాస్తు చేసుకున్నవారికి నిర్దేశిత గడువులోగా మంజూరు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సుష్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com